పత్రికాప్రకటన　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　కాకినాడ, జూలై 5, 2018.

**పేదవాడి కళ్ళలో ఆనందమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం.**

ప్రతీ పేదవాడు సొంత ఇల్లు కలిగి ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని కాకినాడ రూరల్ ఎంఎల్ఏ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి అన్నారు. గురువారంనాడు కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలో రెండవ విడత ఎన్.టి.ఆర్. నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో భాగంగా 1665 లబ్దిదారులు నిర్మించుకున్న గృహాలను ఎంఎల్ఏ అనంతలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చీడిగ గ్రామంలో 77 మంది లబ్ధిదారులు నిర్మించుకున్న గృహాలు ప్రారంభించిన అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఎన్టిఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా మొత్తం 4507 గృహాలు మంజూరు చేయగా వాటిలో 1665 గృహాలు పూర్తి అయ్యాయని, వారిలో 83 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. చీడిగ గ్రామంలో 243 మందికి పట్టాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేశామని అందులో 77 ఇల్లులు పూర్తయ్యాయయన్నారు. ఈ గ్రామంలో ఇళ్ళను మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామన్నారు. డిసెంబరు నెలాఖరు నాటికి ఇళ్ళు పూర్తి చేయాలన్నారు. అనంతరం కొవ్వాడ, రేపూరు, గంగనాపల్లి,ఇంద్రపాలెం గ్రామాలలో గృహ ప్రవేశాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మట్టా ప్రకాష్‌గౌడ్, హౌసింగ్ డిఇఇ నాగుమణి, ఎఇ ఎం.శ్రీనివాస్, ప్రత్యేకాధికారి భవాని, ఎంపిడిఓ సుభాషిణి, ఇన్‌చార్జి ఎంఆర్ఓ సీతాపతి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం నియోజకవర్గంలోని కరప మండలంలోని నడకుదురు, గురజనాపల్లి గ్రామాలలో ఎన్టిఆర్ గృహ ప్రవేశ కార్యక్రమాలలో ఎంఎల్ఏ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )